ప్రజాశక్తి

గురువారం 12 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అమ్మో... బిల్లు !

వ్యాపారులకు షాక్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ భారాలు ఇటు గృహ వినియోగదారులను భయపెడుతుండగా, అటు చిన్న, మధ్య తరగతి వ్యాపారులు, సంస్థల యజమానులను కరవరపెడుతున్నాయి. ముందు ముందు వ్యాపారాలు కొనసాగించే పరిస్థితి ఉండదని ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు వ్యాపారాలే సరిగా సాగని దుస్థితి నెలకొనగా, మరోవైపు విద్యుత్ 'బాదుడు'తో దుకాణాలను, సంస్థలను మూసివేసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. విజయవాడ అరండల్‌పేటలో చిన్న ప్రెస్‌ను నడుపుకుంటున్న బి.దుర్గాదేవికి భారీగా విద్యుత్ బిల్లు వచ్చింది. ఆమెకు వచ్చిన బిల్లును చూసి షాక్ తిన్నంత పనైంది. 370 యూనిట్ల మేర విద్యుత్ వినియోగించినందుకు 6,770 రూపాయల వరకు బిల్లు వచ్చింది. దీనిలో విద్యుత్ ఛార్జీలు 4,536 రూపాయలు కాగా, అన్ని రకాల సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీలు కలిపి 2,236 రూపాయల వరకు ప్రభుత్వం విధించింది. దీంతో సంబంధిత వినియోగదారు లబోదిబో మంటున్నారు.

- ఓ వినియోగదారుడు వాడిన యూనిట్లు : 370
- మొత్తం బిల్లు : రూ.6,770
- విద్యుత్ ఛార్జీలు : 4,535
- సర్దుబాటు, అదనపు ఛార్జీలు : రూ.2,235

సర్వీసు నెంబర్ : 6423353002843

వాడిన విద్యుత్ : 370 యూనిట్లు

విద్యుత్ ఛార్జీలు : రూ.4534.75

ఫిక్స్ ఛార్జీలు : రూ.825

కస్టమర్ ఛార్జీలు : రూ.45

వడ్డీ : రూ.1.91

సర్ ఛార్జి : రూ..150

విద్యుత్ సుంకం : రూ.370

సర్దుబాటు ఛార్జీలు (2014- 19 సంవత్సరాలకు సంబంధించి 29వ నెలవి) రూ.210.79

2022 ఏప్రిల్ సర్దుబాటు ఛార్జీలు : 446.32

2024 అక్టోబర్ సర్దుబాటు ఛార్జీలు : రూ.1086

మొత్తం బిల్లు : రూ.6770

దీనిలో సర్దుబాటు ఛార్జీలు మొత్తం : రూ.843.11

అదనపు ఛార్జీలు : రూ.1391.91

అన్ని రకాల అదనపు, సర్దుబాటు ఛార్జీలు కలిపి : రూ.2235

సగటున విద్యుత్ యూనిట్‌కి : రూ.18.29



15న జాతీయ ఎస్‌సి కమిషన్ చైర్మన్ రాక

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 14,15 తేదీల్లో విజయవాడలో ఎస్‌సి, ఎస్‌టిల హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్రస్థాయి సమావేశాలు జరుగుతాయని నగర అధ్యక్షులు చింతల లక్ష్మయ్య తెలిపారు. 14న సిద్ధార్థ అకాడమీలో, 15న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో జరిగే సమావేశాలకు ముఖ్య అతిథిగా జాతీయ ఎస్‌సి కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వనా హాజరవుతారని తెలిపారు.

నీటి సంఘాల ఎన్నికల నగారా

- 14న 2,317 ప్రాదేశిక సభ్యులు, 209 మంది అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నిక
- ఓటర్లు 3,11,180 మంది
- 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నిక

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నగారా మోగింది. అధికారులు బుధవారం ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 14వ తేదీన జిల్లాలోని 209 నీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూయుజెఎస్)కు సంబంధించి

2,317 ప్రాదేశిక నియోజకవర్గాల (టిసిఎస్)కు సభ్యుల ఎన్నిక జరుగుతుంది. ప్రాదేశిక నియోజకవర్గాల్లో 3 లక్షల 11 వేల 180 మంది రైతు ఓటర్లున్నారు. వీరు టిసిఎస్ సభ్యులను ఎన్నుకోవాలి. అదే రోజు టిసిఎస్ సభ్యులుగా ఎన్నికైన వారు నీటి వినియోగదారుల సంఘాలకు అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. 17వ తేదీన 26 డిస్ట్రిబ్యూటరీ కమిటీల (డిసి)కు ఎన్నికలు జరుగుతాయి. టిసిఎస్‌లకు ఎన్నికైన అధ్యక్షులు, డిసిల అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు.

కృష్ణాజిల్లాలో ప్రాదేశిక నియోజకవర్గాలు, నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల వివరాలు

మండలం	టిసిఎస్‌లు	డబ్ల్యూయు జెఎస్	డిసిలు
ఘంటసాల	72	6	1
అవనిగడ్డ	36	3	0
మచిలీపట్నం	156	13	1
బంటుమిల్లి	105	8	1
కోడూరు	96	8	1
నాగాయలంక	108	9	1
పెడన	120	10	1
కృత్తివెన్ను	96	8	1
గూడూరు	72	6	1
చల్లపల్లి	36	3	1
మోపిదేవి	60	5	0
గుడివాడ	82	5	1
నందివాడ	121	10	2
గుడ్లవల్లేరు	98	8	2
పెదపారుపూడి	72	6	2
గన్నవరం	152	21	2
ఉంగుటూరు	82	7	0
బాపులపాడు	179	25	2
కంకిపాడు	96	8	2
పామర్రు	120	10	1
పమిడిముక్కల	96	8	1
పెనమలూరు	36	3	0
తోట్లవల్లూరు	24	2	0
ఉయ్యూరు	72	6	0
మొత్తం	2,317	209	26

13న రైతుల సమస్యలపై ప్రదర్శన : వైసిపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 13వ తేదీన రైతుల సమస్యలపై నగరంలో ప్రదర్శన నిర్వహిస్తామని వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తెలిపారు. నగరంలోని వైసిపి జిల్లా కార్యాల యంలో బుధవారం 'అన్నదాతకు అండగా వైసిపి' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అవినాష్ మాట్లాడుతూ నగరంలోని మ్యూజియం రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ముంచేసిందని విమర్శించారు. వైఎస్ జగన్ రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని, పెట్టుబడి సాయం అందించారని గుర్తుచేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌బికెలు లేకుండా పోయాయన్నారు. బడ్జెట్లో రైతుల సంక్షేమాన్ని ప్రస్తావించకుండా మోసం చేసిందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం గురించి కూటమి నేతలు మాట్లాడటం లేదన్నారు. కనీస మద్దతు ధర కూడా రైతులకు దక్కకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కల్లాల్లో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందన్నారు. రంగుమారిన ధాన్యాన్ని కొనడంలేదన్నారు. వైసిపి జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు కనీసం గోనె సంచులు కూడా అందించడం లేదని విమర్శించారు. ధాన్యం రవాణాకు జిపిఎస్ ఉన్న వాహనాలు ఉండాలని నిబంధన పెట్టారని పేర్కొన్నారు. రైతులు దయనీయమైన స్థితిలో దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో దేవినేని అవినాష్, రాయన భాగ్యలక్ష్మి, బెల్లం దుర్గ

'స్వర్ణాంధ్ర విజన్' ఆవిష్కరణకు ఏర్పాట్లు

రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 13న జరిగే స్వర్ణాంధ్ర @2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఎ సూచించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరణ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమానికి అన్నదాతలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, ఎంఎస్‌ఎంఈల ప్రతినిధులు తదితరులు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, శాప్ వీసీ అండ్ ఎండీ గిరీశ పీఎస్, ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

దళిత సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలి

మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్

ప్రజాశక్తి - విజయవాడ : దళిత సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సుమారు 27 సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడంతో దళితులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఆ పథకాలను అమలు చేస్తామని చెప్పి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడ దాసరి భవన్లో సమితి రాష్ట్ర అధ్యక్షులు జె.వి.ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జల్లి విల్సన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మత ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ సనాతన ధర్మం అంటూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్

నేడు రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక గాంధీజీ స్కూల్‌లో గురువారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సు జరుగుతుందని 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు తెలిపారు. రెవెన్యూ ఫిర్యాదులుంటే అందజేయాలని సూచించారు.

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S.No.1781 of 2022

Between:-

Munipalli Veera Brahma Kumar ... Plaintiff

And

Pinapati Prabhakara Rao ... Defendant

Defendant:

Pinapati Prabhakara Rao, S/o Issac, Retired employee in S.C.Railway, resident of Luna Center, Ajith Singh Nagar, Vijayawada-520015, NTR District.

Please take notice that the plaintiff filed the suit for recovery of suit promissory note and the suit stands posted on 27-12-2024 at 10-30 A.M. either in person or to engage an Advocate. If you fail to attend before the Honorable Court on that day the matter will be decided in your absence.

(By the Honorable Court order)

M.Adinarayana Rao, Advocate, Vijayawada-2

Dt.11-12-2024, Vijayawada.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం

O.S.No.134/2023

Between:-

East Fome Industries, rep., by its Proprietrix. Obilineni Sirisha Devi, W/o. Satish Kumar, Muggulla, Seethanagaram Mandal, ...Plaintiff

And

1. K.V.M. Furniture, Rep., by its Proprietor, Kunapareddy Venugopala Krishna Murthy, D.No.2/95, Main Road, Chennuru, Mudinepalli-521366, Krishna District.
2. Kunapareddy Venugopala Krishna Murthy.MAYUProprietor of Surya Furniture, D.No.2/95, Main Road, Chennuru, Mudinepalli-521366, Krishna District.

1,2...Defendants

పై నంబరు దావాలో 1,2, ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటఅసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.26-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30. ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 08-12-2024

A.సుబ్రహ్మణ్యం, అడ్వకేట్,రాజమండ్రి

IN THE HON'BLE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT : VISAKHAPATNAM

O.S.75/2024

Between:

M/s.United Hardware Corporation, Rep. by its Managing Partner Sri Masood Mehdi ...Plaintiff

And:

1)Shiny Trade Events & Exhibitions
2) S.K.Sharif, (Event Coordinator) for A.P. Construction & Build Tech Expo, Visakhapatnam ...Defendants

SUMMONS

To,

Defendant No.1:

Shiny Trade Events & Exhibitions, D.No.59A-15-28, 2nd Floor, Shiny Group Building, Near NTR Circle, Pantakaluva Road, Patamata, Vijayawada-520010.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you on the file of the Hon'ble Court of III Addl. Civil Judge (Junior Division) at Visakhapatnam and the same stands posted to **27-12-2024** at **10:30 A.M** for your appearance. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed on that day. In default of your appearance the matter will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)

DURVASULA KETAN, K. RAMA KIREETI, Advocates, Visakhapatnam-02

IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

O.S. No.27/2020

BETWEEN:

Vuyyuru Sambi Reddy .... Plaintiff

AND

M/s. Sri Vijetha Constructions (Regd. Firm) Guntur, rep. by its Mg. Partner, Balabadrapatruni Varun Vamsi and 10 others .....Defendants

To

Defendant No.3

Ravi Vyshnavi, D/o. Lakshmi Pradeep D. No.32-38-16, Municipal High School Road, Machavaram, Vijayawada-4

The above said suit stands posted to 27.12.2024 for appearance of the above defendants to answer the claim of the plaintiff either in person or through their counsel from 10.30 A.M., onwards.

Vijayawada

Date: 6/12/2024

//BY ORDER//

B. KOTI REDDY, B.S. RATNAKAR REDDY, ADVOCATES

Off: Ammana Estates Governorpet, Vijayawada-520002

Mob: 9490148500

Off: 0866-2432799

IN THE COURT OF THE HONBLE PRINCIPAL FAMILY JUDGE AT VIJAYAWADA

F.C.O.P.No.828/2024

Between:

Soma Maity ...Petitioner

And

Nirmal Maity ...Respondent

To:

ప్రతివాది నెం.1

Nirmal Maity, S/o.Jeevan Krishna Maity, Hindu, aged about 45 years, R/o.D.No.29-27-66, Surya Rao Pet, Vijayawada-2,

పై నెంబరు దావా ప్రొసిడింగ్స్‌లో డైవర్స్ ఓ.పి ప్రొసిడింగ్స్‌లో రెస్పాండెంట్‌కి పిటీషనర్ పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది.02-01-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు ప్రత్యక్షంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు డైవర్స్ ఓ.పి ప్రొసిడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:02-01-2025

విజయవాడ,

తేదీ:05-12-2024

ఇట్లు

I.VENKATESWARA RAO, B.Com.,B.L., I.VIKRAN KUMAR,B.A., L.L.B., ADVOCATES,

Dr.No.29-27-66, Suryanarayana Street, Suryaraopet, Vijayawada-2.

Cell :98481 50815, 95023 68338

గ్రామపంచాయితీ కార్యాలయము, కంకిపాడు

సవరణ టెండరు నోటీసు

ది.11.12.2024

సూచిక:- ఆర్.ఓ.సి.నెం. 193/2024-25, తేది.06.12.2024,

పై సూచిక ద్వారా కంకిపాడు గ్రామపంచాయితీ పరిధిలో వీధికుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ చేయు ప్రక్రియ GOMS No.693 ద్వారా చేయవలెనని ప్రజాశక్తి దినపత్రిక ద్వారా ప్రకటన ప్రచురితము చేసియున్నాము. సదరు టెండరు ప్రక్రియ ది.12.12.2024 గురువారం మధ్యాహ్నం 2-00 గం॥ల నుండి 4-00 గం॥ల వరకు బహిరంగ సీల్డ్ టెండర్లు గ్రామపంచాయితీ కార్యాలయము నందు స్వీకరించబడునని టెండరు నోటీసు ద్వారా తెలియపర్చడమైనది.

సదరు విషయమై సవరణ : వీధి కుక్కలకు ఎటువంటి ప్రమాదము జరగకుండా నిపుణులైన పని వారిచే పట్టించి, నిపుణులైన పశువైద్యాధికారులచే స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేయించి, యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కూడా చేయించి, పోస్ట్ ఆపరేషన్ కేర్ తీసుకున్న తరువాత కుక్కలకు ఆపరేషన్ చేయించినట్లుగా ఒక గుర్తు పెట్టి గ్రామ పరిధిలోనే వదిలివేయు పని చేయవలెను.

గమనిక :- టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

సం/- పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కంకిపాడు

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, విజయవాడ

ఐ.ఏ.నెం.897/2024 ఇన్ ఐ.ఏ.నెం.898/2024 ఇన్ ఓ.యస్.నెం.120/2023

బిట్వీన్:
1.శ్రీమతి గర్రే దుర్గాంబ (చనిపోయినారు)
2.గర్రే వీరతేజ్ వీరి తరపున జి.పి.ఏ హోల్డరుగా మురళీమోహన్ గర్రే, తండ్రి:లేటు వీరభద్రరావు
...పిటీషనర్/ప్రొపోజ్డ్ వాది నెం.2
మరియు
ధనలక్ష్మి బ్యాంకు లిమిటెడ్, గవర్నరుపేట బ్రాంచి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

ప్రతివాదులు 3 టు 7ల చిరునామాలు:
3.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున మేనేజింగ్ పార్టనరు అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
4.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున పార్టనరు ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
5.ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3
6.అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.8-13-10/ఎ, 10వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు.
7.ముడి దుర్గారావు, తండ్రి:రాములప్పన్న హిందువు, వయస్సు: 67సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో ఐ.ఏ.నెం.897/2024 ఇన్ ఐ.ఏ.నెం.898/2024 ఇన్ ఓ.ఎస్.నెం.120/2023, రెస్పాండెంట్లు 3 టు 7 వారలైన మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో పై నెంబరు పిటీషన్లలో ది.23-12-2024నకు వాయిదా అయివున్నది. కావున మీకు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయుచున్నాము. కావున మీకు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10-30 గం॥లకు మీరు ప్రత్యక్షంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా కోర్టువారు తీర్మానము చేయుదురు.

//కోర్టువారి అనుమతితో//

వాయిదా తేదీ:23-12-2024
విజయవాడ
ది.08-12-2024

వెలగపూడి శ్రీనివాసరావు, న్యాయవాది, విజయవాడ, ఫోను:9347163657.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, విజయవాడ

ఐ.ఏ.నెం.898/2024 ఇన్ ఓ.యస్.నెం.120/2023

బిట్వీన్:
1.శ్రీమతి గర్రే దుర్గాంబ (చనిపోయినారు)
2.గర్రే వీరతేజ్ వీరి తరపున జి.పి.ఏ హోల్డరుగా మురళీమోహన్ గర్రే, తండ్రి:లేటు వీరభద్రరావు
...పిటీషనర్/ప్రొపోజ్డ్ వాది నెం.2
మరియు
ధనలక్ష్మి బ్యాంకు లిమిటెడ్, గవర్నరుపేట బ్రాంచి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

ప్రతివాదులు 3 టు 7ల చిరునామాలు:
3.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున మేనేజింగ్ పార్టనరు అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
4.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున పార్టనరు ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
5.ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3
6.అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.8-13-10/ఎ, 10వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు.
7.ముడి దుర్గారావు, తండ్రి:రాములప్పన్న హిందువు, వయస్సు: 67సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో ఐ.ఏ.నెం.898/2024 ఇన్ ఐ.ఏ.నెం.898/2024 ఇన్ ఓ.ఎస్.నెం.120/2023, రెస్పాండెంట్లు 3 టు 7 వారలైన మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో పై నెంబరు పిటీషన్లలో ది.23-12-2024నకు వాయిదా అయివున్నది. కావున మీకు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయుచున్నాము. కావున మీకు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10-30 గం॥లకు మీరు ప్రత్యక్షంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా కోర్టువారు తీర్మానము చేయుదురు.

//కోర్టువారి అనుమతితో//

వాయిదా తేదీ:23-12-2024
విజయవాడ
ది.08-12-2024

వెలగపూడి శ్రీనివాసరావు, న్యాయవాది, విజయవాడ, ఫోను:9347163657.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, విజయవాడ

ఐ.ఏ.నెం.899/2024 ఇన్ ఓ.యస్.నెం.120/2023

బిట్వీన్:
1.శ్రీమతి గర్రే దుర్గాంబ (చనిపోయినారు)
2.గర్రే వీరతేజ్ వీరి తరపున జి.పి.ఏ హోల్డరుగా మురళీమోహన్ గర్రే, తండ్రి:లేటు వీరభద్రరావు
...పిటీషనర్/ప్రొపోజ్డ్ వాది నెం.2
మరియు
ధనలక్ష్మి బ్యాంకు లిమిటెడ్, గవర్నరుపేట బ్రాంచి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

ప్రతివాదులు 3 టు 7ల చిరునామాలు:
3.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున మేనేజింగ్ పార్టనరు అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
4.మెస్సర్స్ బాక్స్ ఎన్ బాక్స్ మేకింగ్ కార్పోరేషన్ భాగస్వామ్య సంస్థ, వీరి తరపున పార్టనరు ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.28-9-6, జలీలు వీధి, అరండల్ పేట, విజయవాడ-2
5.ముడి రవి కుమార్, తండ్రి:దుర్గారావు, హిందువు, వయస్సు: 48సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3
6.అడపా రామకృష్ణ, తండ్రి:వెంకటేశ్వర్లు, హిందువు, వయస్సు: 58సం॥లు, డోరు నెం.8-13-10/ఎ, 10వ లైను, నెహ్రూ నగర్, గుంటూరు.
7.ముడి దుర్గారావు, తండ్రి:రాములప్పన్న హిందువు, వయస్సు:67సం॥లు, డోరు నెం.18-12-5, 3వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3

పై నెంబరు తెలిపిన పిటిషన్లలో ఐ.ఏ.నెం.899/2024 ఇన్ ఓ.ఎస్.నెం.120/ 2023, రెస్పాండెంట్లు 3 టు 7 వారలైన మీకు పై తెలిపిన కోర్టు నుండి నోటీసులు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో పై నెంబరు పిటీషన్లలో ది. 23-12-2024నకు వాయిదా అయివున్నది. కావున మీకు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయుచున్నాము. కావున మీకు పై తెలిపిన కోర్టుయందు ఉదయం 10-30 గం॥లకు మీరు ప్రత్యక్షంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షముగా కోర్టువారు తీర్మానము చేయుదురు.

//కోర్టువారి అనుమతితో//

వాయిదా తేదీ:23-12-2024
విజయవాడ
ది.08-12-2024

వెలగపూడి శ్రీనివాసరావు, న్యాయవాది, విజయవాడ, ఫోను:9347163657.

స్వయంభూ వల్మీకోద్భవ

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము, తిరుమలగిరి

ఫోన్:- 9701785258 9701966009 web: www.tirumalagirisvst.com

ఈప్రొక్యూర్మెంట్/ టెండర్ / బహిరంగ వేలం పాట ప్రకటన

ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన బహిరంగ వేలం 1 సం॥ రం కాలపరిమితికి అనగా ది.01.01.2025 నుండి ది.31.12.2025 వరకు గాను ది. 26.12.2024 ఉదయం గం.10-00లకు దేవస్థానం కార్యాలయం వద్ద టెండర్/ బహిరంగ వేలము దేవదాయశాఖ అధికారుల సమక్షమున జరుపబడును. సదరు బహిరంగ వేలము నందు పాల్గొనువారు ఈ క్రింది ఉదహరించిన విధముగా ప్రథమధరావత్తు ముందుగా చెల్లించి సదరు బహిరంగవేలము నందు పాల్గొనవలయును. ప్రథమ ధరావత్తు సొమ్మును డి.డిల రూపములో కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, తిరుమలగిరి వారి పేరున మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.

వ.నెం.	వేలమువేయు హక్కు వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	భక్తుల తలనీలాలు ప్రోగు చేసుకొను లైస్సెన్సు హక్కు (ఈప్రొక్యూర్మెంట్/టెండర్/బహిరంగవేలము)	ది. 01.01.2025 నుండి ది. 31.12.2025 వరకు	రూ.3,00,000/-
2.	కొండక్రిందవున్న 12 షాపుల యందు కొండపైన 2 షాపుల యందు వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కు (విడివిడిగా పాటలు జరువబడును) (టెండర్ / బహిరంగవేలము)	ది. 01.01.2025 నుండి ది. 31.12.2025 వరకు	షాపు 1కి రూ.20,000/-
3.	కొండ క్రింద వున్న క్యాంటిన్ నిర్వహించుకొను లైసెన్సు హక్కు (టెండర్/బహిరంగవేలము)	ది. 01.01.2025 నుండి ది. 31.12.2025 వరకు	రూ. 25,000/-
4.	లడ్డూ పులిహోర ప్రసాదముల తయారీ మరియు ప్యాకింగ్ చేసి అప్పగించుట (సీల్డ్ టెండర్)	ది. 01.01.2025 నుండి ది. 31.12.2025 వరకు	రూ.10,000/-
5.	శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వచ్చు భక్తుల సెల్‌ఫోన్లు భద్రపరచి రుసుము వసూలు చేసుకొను హక్కు లైసెన్సు (టెండర్/బహిరంగవేలం)	ది. 01.01.2025 నుండి ది. 31.12.2025 వరకు	రూ. 10,000/-

1. ఈ పాటలు/టెండర్లు హిందూ దేవదాయ ధర్మాదాయ శాఖ చట్టము మరియు శ్రీయుత కమీషనరు వారి ఆమోద ఉత్తర్వులకు లోబడి ఖాయపరచబడును.
2. పైన పేర్కొనబడిన పాటలన్నింటికీ హెచ్చుపాట కొట్టివేసిన వెంటనే చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల సదరు పాట రద్దుచేయబడి ప్రథమ ధరావత్తు దేవస్థానమునకు అపరాధము క్రింద చేయబడును. **హెచ్చుపాట మొత్తమును కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, తిరుమలగిరి వారి పేరున డి.డి/ట్రాన్స్‌ఫర్ ద్వారా చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.** షరతులు వర్తిస్తాయి
3. పూర్తి వివరముల కొరకు, షరతులు కొరకు మరియు టెండరు ఫారముల కొరకు మరియు యితర వివరముల కొరకు దేవస్థాన ఆఫీసు కార్యాలయం పనిచేయు వేళలో సంప్రదించి తెలుసుకొనవచ్చును.

ది.10.12.2024 తిరుమలగిరి

చైర్మన్ & ధర్మకర్తలమండలి

సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

అన్నిదానములలో కెల్లా అన్నదానం మిన్న
కావున శ్రీ స్వామి వారి దేవస్థానములో జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు తమ వంతు విరాళములు యిచ్చి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
3
గురువారం 12 డిసెంబర్ 2024

గ్రామసభలతో భూసమస్యలకు పరిష్కారం : రాము

గుడివాడలో...

ప్రజాశక్తి-గుడివాడ: భూ హక్కుదారులకు పూర్తి హక్కులు కల్పించి భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో రెవెన్యూ సదస్సులో కూటమి నాయకులు అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తుందని రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్మా శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మానేపల్లి ఝాన్సీకుమారి, కైలే సుబ్బారావు, మండల తాసిల్దార్ గురుమూర్తిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరావు, ఆర్.ఐ.గణేష్, నాయకులు లక్ష్మీవరపు శ్రీనివాసరావు, అరికేపూడి రామశాస్త్రులు ఉప్పల వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ లోకరాజు కోరారు. మండలంలోని వెణుతురుమిల్లి గ్రామంలో బుధవారం రెవిన్యూ గ్రామ సభను నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుండి, ప్రజల నుండి వారి వారి భూ సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ఐ పి.శివకుమార్ పాల్గొన్నారు.

లక్ష్మయ్య ఆశయాలకు పునరంకితమవుదాం : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలకు పునరంకితమవ్వాలని యుటిఎఫ్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. చెన్నుపాటి లక్ష్మయ్య, ఎంఎకె దత్తు వర్ధంతి సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షాకత్ హుస్సేన్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, గౌరవ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాల కోసం చెన్నుపాటి లక్ష్మయ్య, ఎంఎకె దత్తు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నేడు ఉపాధ్యాయులకు పాఠశాలలో బోధన కంటే బోధనేతర పనులు ఎక్కువయ్యాయని, యాప్‌ల భారం నుండి ఉపాధ్యాయులను తప్పించాలని డిమాండ్ చేశారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఐఎంఎ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసాచార్యులు

ప్రజాశక్తి-గుడివాడ: అనుభవం ద్వారా సంపాదించిన వైద్య విజ్ఞానాన్ని భ్రష్టు పట్టనీయకుండా సరియైన మార్గంలో ప్రాథమిక వైద్య సేవలు అందించాలని ఐఎంఏ రాష్ట్ర చైర్మన్ బృందావనం శ్రీనివాసచార్యులు అన్నారు. బుధవారం స్థానిక ఆంజనేయ ఫంక్షన్ హాల్‌లో బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ కష్ణాజిల్లా శాఖ సమావేశం గుడివాడ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిధిగా ఐఎంఏ రాష్ట్ర ఛైర్మన్ బందావనం శ్రీనివాసచార్యులు పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే ప్రాథమిక వైద్యం అందించాలన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు సెలైన్లు ఇవ్వకపోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి కరెళ్ల గణపతి, వ్యవస్థాపక అధ్యక్షులు యామిమి నాగేశ్వరరావు, ఫెడరేషన్ నాయకులు నండూరి ఉమాశంకర్, సాగిరాజు ఉదయభాస్కర్‌రాజు, కోలా వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, సభ్యులు కోటిబాబు, మాధురి, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, ముక్తేశ్వరరావు, ఎర్రంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసచార్యులు

రైతులకు విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి

ఆచార్య ఎంజి రంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు జాతీయ సేవ పథకంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రావివారిపాలెం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల ఆధ్వర్యంలోని వ్యవసాయ కళాశాల బాపట్ల అగ్రికల్చర్ రావెప్ విద్యార్థినీలు పెరటి మొక్కల విత్తనాలు (బెండ, తోటకూర, పాలకూర, బీరకాయ) గ్రామస్తులకు అందచేశారు. దీనిలో భాగంగా విద్యార్థినీలు పెరటి మొక్కలను సేంద్రియ పద్ధతిలో, రసాయానాలు వాడకుండా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, స్వప్న, రైతులు జొన్నలగడ్డ పిచ్చేశ్వరావు, జొన్నలగడ్డ రామమోహనరావు పాల్గొన్నారు.

పురుషుల ఖోఖో పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో బుధవారం టి.ఎస్.ఆర్ అండ్ ఇ.ఆర్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పామర్రు ఆధ్వర్యంలో కష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల ఖో-ఖో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో పలు విద్యాసంస్థలు పాల్గొన్నాయి.

వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లభనేని వీరభద్రరావు జయంతి సందర్భంగా వారి కుమారుడు లయన్ రామకష్ణ మరియు బంధువుల ఆర్థిక వితరణతో వంద మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, క్లబ్ సభ్యులు రామకష్ణ, నాగేశ్వరరావు, సత్తిరాజు, పరంధామయ్య, రాధాకృష్ణ పాల్గొన్నారు.

మోపిదేవిలో హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం హుండీల ఆదాయం కోటి రూపాయలు పైనే వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో జిల్లా దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో బుధవారం హుండీలను లెక్కించారు. 96 రోజులకు నగదు రూ. 96,77,636/, వెండి 1.560 కిలోలు, బంగారం 33.300 గ్రాములు, అమెరికన్ డాలర్లు 37 వచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి ఒకేచోట విధులు

- విఆర్‌ఒల బదిలీలపై విమర్శలు
- పెడనలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

ప్రజాశక్తి-పెడన: నియోజకవర్గ కేంద్రమైన పెడనలో కలెక్టర్ ఆదేశాలను సైతం రెవెన్యూ అధికారులు ఖాతరు చేయడంలేదు. సాధారణ బదిలీల్లో భాగంగా సంబంధిత రెవెన్యూ అధికారుల మండలాలు మార్పు, చేర్పులు ఉండాలంటూ కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాలు జారీ చేసినా మండలంలో ఉన్న వీఆర్వోలు, వీఆర్ఏలకు స్థానచలనం లేకపోవడంతో రెవెన్యూ పనితీరుపై ఆయా గ్రామాల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. గత ఐదేళ్ల క్రితం సాధారణ బదిలీల్లో భాగంగా మండల పరిధిలోని కాకర్లమూడి వీఆర్వోగా కట్ట వీరబాబును రెవెన్యూ ఉన్నతాధికారులు నియమించారు. అయితే ఇక్కడ గడువు పూర్తి కావడంతో వేరే మండలానికి బదిలీపై వెళ్లాల్సి ఉంది. కానీ ఇదే మండలంలోని ఉరివి పంచాయతీ విఆర్‌ఓగా విధులను నిర్వహిస్తున్నారు. అలాగే బదిలీ అయిన కాకర్లమూడి పంచాయతీని ఇన్చార్జిగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా నడుపూరు పంచాయతీలో విఆర్‌ఓగా నిర్వహిస్తున్న భద్రరావును వేరే మండలానికి పంపించాల్సి ఉంది. అయితే అతను పట్నంలోని రెండో సచివాలయానికి బదిలీ చేశారు. నేటికీ నడుపూరు పంచాయతీకి ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే రెండో వార్డ్ సచివాలయ వీఆర్వోగా పని చేస్తున్న గుల్ల ఏసుపాదాన్ని కిలోమీటర్ దూరంలో ఉన్న నడుపూరుకు బదిలీ చేశారు. అయితే అటు నడుపూరులో చేయాల్సిన ఏసుపాదం రెండో సచివాలయంలోనూ, రెండో సచివాలయంలో విధులు నిర్వహించాల్సిన భద్రరావు నడుపూరులోను గత మూడు నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పట్టణంలోని బైపాస్ రోడ్డు, ఎస్వీ పల్లి, పెనుమల్లి ఇలా పలు పంచాయతీల్లోని విఆర్వోలు బదిలీలు కాకుండానే ఇన్చార్జిలుగా విధులు నిర్వహిస్తూ కాలాన్ని వెల్లదీస్తున్నారు

గత ఐదేళ్లుగా ఒకే మండలంలో ఆయా గ్రామాల్లో విఆర్వోలు తిష్ట వేసుకుని కూర్చున్నారు. మట్టి మాఫియా, సారాయి, రొయ్యలు, చేపల చెరువులు అలాగే పేకాటలతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్లే తమ ప్రాంతం నుంచి బదిలీ అయినప్పటికీ ఇన్చార్జిగా తామే చేస్తామని లక్షల రూపాయలు సంబంధిత శాఖ అధికారులకు ముట్టచెప్పినట్లుగా సమాచారం. సాధారణంగా ఇన్చార్జులు కూతవేటు దూరంలో ఉన్న పంచాయతీల వీఆర్వోలకు అప్పగిస్తారు. కానీ పెడన మండలంలో కాకర్లమూడితో పాటు పలు పంచాయతీల్లోని విఆర్వోలు దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న వారికి కూడా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడం పట్ల తోటి ఉద్యోగులే అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇంచార్జ్ తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా ఆయా పంచాయతీల్లో గతంలో పని చేసిన వారిని ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించామన్నారు. ప్రజలు నుంచి రెవెన్యూ అధికారులపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, ప్రభుత్వం భర్తీ చేయకపోవడం వల్లే గతంలో విధులు నిర్వహించిన వారిని ఇన్చార్జిగా నియమించామని చెప్పారు. అంతేకాకుండా సంబంధిత రెవెన్యూ ఉద్యోగి స్వస్థలం కాకుండా వేరే గ్రామాల్లో విధులు నిర్వహించవచ్చని చెప్పారు.

బుధవారం నడుపూరు రెవెన్యూ సభలో పాల్గొన్న ఇన్చార్జి విఆర్వో భద్రరావు

వైన్స్ షాపుల నుంచి 'బెలు'కు మద్యం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడులో వైన్ షాపుల నుంచి నేరుగా బెల్ట్ షాపులకు మద్యంను అక్రమంగా సరఫరా చేస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. స్థానిక వైన్స్ నుండి మద్యం తరలిస్తున్న ముగ్గురిని టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. వైన్ షాప్ నుండే నేరుగా బెల్ట్ షాప్‌కు కారులో తరలిస్తుండగా పట్టుకుని ,384 క్వాటర్ బాటిల్స్, 24 బీర్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. మద్యం తరలిస్తున్న విద్యాసాగర్, సురేష్, శ్రీనివాసరావులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు.

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రయాణికులను ఏమార్చి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.5లక్షలు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, క్రైమ్ డిసిపి కె.తిరుమలేశ్వరరెడ్డి, ఐపిఎస్, క్రైమ్స్ ఎడిసిపి ఎం.రాజారావు పర్యవేక్షణలో క్రైమ్ ఎసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సలాం, కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎస్.వి.నాగరాజు సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అనుమానితులపై పూర్తి నిఘా ఉంచారు. ఈ క్రమంలో సిసిఎస్ బృందానికి అందిన సమాచారం మేరకు ఎల్‌అండ్‌ఒ కృష్ణలంక పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోని పద్మావతి ఘాట్‌లో అనుమానంగా తిరుగుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుల పేర్లు విశాఖపట్నం, గోపాలపట్నంకు చెందిన బుర్రి సురేష్ ఎ.ఒలుసు, (47 సం), అరిటాకుల తారకేశ్వరరావు(44 సం), కైలాసపురానికి చెందిన కంబాల శ్రీను (42 సం) కొబ్బరితోటకు చెందిన బుడుమూరి రాజు ఎ.ఆకాష్ (35 సం) అని తేలింది. వీరందరూ పాత స్నేహితులు, వీరిపై గతంలో పలు దొంగతనాల కేసులు ఉన్నాయి.

డ్రైనేజీలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ ఇవి రమణ బాబు

ప్రజాశక్తి - నందిగామ : డ్రైనేజీలు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, ఆక్రమణలను వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణబాబు ఆదేశాలిచ్చారు. పట్టణ పరిధిలో పలు ప్రాంతాల్లో కమిషనర్ రమణబాబు కమిషనర్ తనిఖీ చేశారు. 13వ వార్డులో గల పశువుల ఆసుపత్రి వద్ద డ్రెయినేజి బ్లాక్ అయ్యి రోడ్డు మీదకు వస్తుండటంతో పూడిక తీయించాలని ఆక్రమణలను తొలగించాలని, వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రెటరీస్ వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలను కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. 5వ వార్డులో గల వాసవి మార్కెట్‌ను తనిఖీ చేసిన సమయంలో వ్యాపారదారులు ఆక్రమించడంతో పారిశుధ్య నిర్వహణకు అసౌకర్యం కలుగుతుందని ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. కంపాక్టర్ వాహనం మరమ్మతులు చేయాల్సి ఉండటంతో రాత్రి పూట కూడా ప్రజల వద్ద నుండి చెత్త సేకరిస్తున్నామని సహకరించాలని కోరారు. తనిఖీలో నందిగామ పురపాలకసంఘ టి.గురునాధం, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పట్టణ సర్వేయర్ డి.విశ్వనాధం సచివాలయ వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

13న వైసిపి ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న విష్ణు, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రజలను అన్నివిధాలా మోసగిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసిపి ఈ నెలలో పోరాటాలకు సిద్ధమైందని పార్టీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఎన్నికలకు ముందు ఓ మాట, ఎన్నికల తర్వాత మరోమాట చెప్పడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు విమర్శించారు. వైసిపి ప్రభుత్వం కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని ప్రచార సభలలో పదేపదే ఊదరగొట్టి.. తీరా అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసగించారని మండిపడ్డారు. అన్నదాతలతో కలిసి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రతిఒక్కరూ బీసెంట్ రోడ్డులోని పాత కార్యాలయానికి చేరుకోవాలని.. అక్కడి నుంచి ప్రదర్శనగా మ్యూజియం రోడ్డు మీదుగా జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు. వైసిపి కార్పొరేటర్ కొండాయిగుంట మల్లేశ్వరి, నాయకులు అలంపూర్ విజయ్, దోనేపూడి శ్రీనివాస్, మేడా రమేష్, పి.నారాయణ, పాల్గొన్నారు.

సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శిగా మళ్లీ సత్యబాబు ఎన్నిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం విజయవాడ పశ్చిమ నగర నూతన కార్యదర్శిగా తిరిగి బోయి సత్యబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 10న జరిగిన పార్టీ పశ్చిమ నగర 23వ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జరిగింది. నగరంలోని కొత్తపేట మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదర్శి వర్గ సభ్యులుగా గాదె ఆదిలక్ష్మి, కె.సూరిబాబు, ఇ.వి.నారాయణ ఎన్నికైనట్లు తెలిపారు. అలాగే జి.వెంకట్రావు, ఎస్.కె.కరీముల్లా, వి.సాంబులు, పి.రాజు, కోరాడ వెంకటరత్నం, ఎం.కొండారెడ్డి, ఎమ్‌డి.మస్తాన్, సిహెచ్.సుబ్బారావు, ఎస్.సుబ్బారెడ్డి పశ్చిమ నగర కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండ ప్రాంత నివాసితుల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించాలని కోరారు. ఇటీవల సంభవించిన బుడమేరు వరద ముంపు నివారణకు రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చాలాకాలం క్రితమే నిరించి ఖాళీగా ఉంచిన టిడ్కో ఇళ్లలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులందరికీ రెండు సెంట్ల స్థలం ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాధరపురం లేబర్ కాలనీ స్థలంలో వైసిపి కార్యాలయం కోసం నిర్మిస్తున్న స్థలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అందుబాటులోకి తేవాలని కోరారు. తూతూ మంత్రంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మీడియా సమావేశంలో ఇ.వి.నారాయణ, కె.సూరిబాబు, ఎస్‌డి.కరీముల్లా, జి.వెంకట్రావు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

స్వాధీనం చేసుకున్న బియ్యం

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం 41వ డివిజన్ భవానీపురంలో బుధవారం పశ్చిమ తహాశీల్దారు, వారి సిబ్బందితో 75-5-171, ప్రసిడెంట్ వీధిలో మరమ్మతులో ఉన్న బిల్డింగ్‌లో 2500 కిలోల పిడిఎస్ రైస్ సుమారు 50 బ్యాగ్‌లను పట్టుకున్నారు. కొల్లి తిరుపతమ్మ అనే మహిళ అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ వుంచిన విషయం స్థానికులు తహశీల్దార్ ఇంతియాజ్ పాషాకు సమాచారం అందించారు. వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఎవరు కూడా రేషన్ బియ్యాన్ని అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ బియ్యం ప్రజల ఇంటి వద్దకే చేరవేసే కార్యక్రమం చేపట్టినప్పటికీ, ఆ రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొంతమంది మాఫియాలున్నాయన్నారు. వారి ఉనికి తెలిస్తే ఆ వివరాలను రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ మెరుపు దాడుల్లో సివిల్ సప్లై ఆర్ఐ వెంకట్, విఆర్‌ఒలు రాజేష్ యోసేపు ఉన్నారు.

కరెంటు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి : సిఐటియు

కరెంట్ ఛార్జీలు తగ్గించాలని నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు బోయి సత్యబాబు తదితరులు

ప్రజాశక్తి - భవానీపురం : పెంచిన కరెంట్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెరిగిన కరెంట్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ బుధవారం వైఎస్ఆర్ కాలనీలో నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో బోయి సత్యబాబు మాట్లాడుతూ ఆదానీతో ఒప్పందాలు రద్దు చేయాలని, కరెంటు ఛార్జీలు పెంచనన్న ముఖ్యమంత్రి మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. కరెంటు ఛార్జీల పెంపుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అడ్డు ఆపు లేకుండా పోతుందన్నారు. కాలనీలో కుక్కల బెడద ఎక్కువై కార్మికులను తీవ్ర గాయాలు పాలయ్యారని తెలిపారు. వీధి కుక్కలను నివారించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.రవి, ఎం.శ్రీను, దుర్గా, బుజ్జి, అప్పారావు, యోహాన్, లక్ష్మి, పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికుడికి ఆర్థిక సాయం

కార్మికుడికి సాయం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైం స్టోన్‌మైన్స్‌లో గత నెల నవంబరు 29న జరిగిన విద్యుద్ఘాతంలో గాయపడిన పొగిలి గంగారాజుకు జాయింట్ యాక్షన్ కమిటీ జెఎల్‌ఎం వారు 1.41 లక్షల నిధులు సేకరించి ఆర్థిక సహాయాన్ని బుధవారం అందచేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జెఎల్‌ఎంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కాంట్రాక్టర్ 8 నెలల నుండి జీతాలు ఇవ్వక, భద్రత సామాగ్రి ఇవ్వడంలో లోపం, మెడికల్ ఇన్సూరెన్స్ కట్టడంలో లోపం, అనేక లోపాలను దాచి పెట్టి కార్మికుల యొక్క ఆరోగ్య మరియు భద్రత విషయంలో అలసత్వం వహిస్తున్న గాదె శ్రీనివాస్ అనేక రకాలుగా ఇబ్బందీ పెడుతుంటే ఇక్కడ ఉన్న యాజమాన్యం చోద్యం చూస్తుందని యూనియన్ నాయకులు మండిపడ్డారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైన పరిస్థితిని చక్కబెట్టాలని లేదంటే కార్మికులు అందరూ కలసి త్వరలోనే అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. బాధితుడికి తక్షణ సహాయం మరియు గంగరాజు పూర్తి ఆరోగ్యంతో కోలుకునేంత వరకు అయ్యే పూర్తి ఖర్చును కాంట్రాక్టర్ భరించాలని లేదంటే అతనిపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే తమ వంతగా ఆర్థిక సహాయం అందించిన తోటి కార్మికులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వసరావు, కంపావెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ప్రసాదబాబు, రామచంద్ర నాయక్, రాంప్రసాద్, దేవోజీ, హేమ నాయక్, జోమీ థామస్, సురేష్, భాస్కర్, భూపతి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌ల తయారీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆసియాలోనే అతిపెద్ద హోమ్ ఎలివేటర్ బ్రాండ్ అయిన నిబావ్ హోమ్ లిఫ్ట్ తమ ఐదో, అతిపెద్ద తయారీ కేంద్రాన్ని ప్రారంభించి నట్లు సంస్థ ఇంఛార్జి కె.విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కంపెనీ తన మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,500 యూనిట్ల నుండి 15 వేల యూనిట్లకు అన్ని తయారీ సౌకర్యాల నుండి పెంచుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఈ ప్రాంతం లోని కార్యకలాపాలతో 450 ఉద్యోగ అవకాశాలను కూడాసృష్టిస్తుందని తెలిపారు.

రైతులకు బోనస్ అందజేస్తున్న సాంబిరెడ్డి

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని కొత్తగూడెం ఎంపి ఎంఎసిఎస్‌లో బుధవారం సాయంత్రం పాడి రైతులకు కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 248 రైతులకు రూ.3,43,175 రూపాయలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి బి.వెంకట రెడ్డి, సూపర్వైజర్ వి.సురేష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలివెల ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. లంబాడిపేటకు చెందిన టిడిపి కార్యకర్త పలివెల ప్రసాద్ (54) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ కార్పొరేటర్ గుర్రంకొండ 46వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ధీటి ప్రభుదాస్ సుజనా దృష్టికి తీసుకెళ్లగా ఎంఎల్ఎ కార్యాలయ సిబ్బంది సాయం అందించారు. హర్షద్, సురేష్, శివ, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. వించిపేటకు చెందిన తోట వసంతకుమారి అనారోగ్యంతో బాధపడుతూ ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించగా మందుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి అరుంధతి దేవి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే అంశాలపై బ్యాచ్‌ల వారీగా రెండు రోజుల శిక్షణా తరగతులు మండలంలో నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మీర్జావలి, వీరభద్రరావు శిక్షణా తరగతులు నిర్వహించారు. తరగతులకు అన్ని గ్రామాల సచివాలయం సిబ్బంది గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.

కమ్యూనిస్టులపై అకృత్యాలు

- మలబారు ప్రత్యేక పోలీసుల దాష్టీకాలు
- యలమర్రు, కాటూరు దారుణ ఘటనల స్మరణ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

స్వాతంత్ర్యం రాకపూర్వం బ్రిటీష్ సామ్రాజ్యవాదులు భారతీయులను పెట్టిన చిత్రహింసలు, జలియన్‌వాలాబాగ్ వంటి దురంతాలు ప్రపంచాన్నే కుదిపేశాయి. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన మన పాలకుల ఘోరాలు తక్కువేమీ కాదు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజాపోరాటాలను అణిచివేయడానికి మల్బారు పోలీసులను పంపి హేయమైన చర్యలకు పాల్పడ్డారు. పెదపారుపూడి మండలం యలమర్రులో, ఉయ్యూరు మండలం కాటూరు గ్రామాల్లో కమ్యూనిస్టులపై అప్పట్లో మల్బారు స్పెషల్ పోలీసులు సాగించిన అకృత్యాలు దీనికి తార్కాణంగా నిలుస్తుంది. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు సిపిఎం కృష్ణాజిల్లా మహాసభలు జరగనున్న నేపథ్యంలో కమ్యూనిస్టుల త్యాగాలు, నాటి వీరోచిత పోరాటాలను గుర్తు చేసుకుందాం.

మల్బారు పోలీసు దాష్టికాలు

భూమికోసం... భుక్తికోసం.. బానిసత్వ విముక్తికోసం.. కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో ఆనాడు 'నైజాం సంస్థానం'లో తెలంగాణా రైతాంగ సాయుధ గెరిల్లా పోరాటం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతంలో నైజాం రజాకారు మూకలు, వారికి తోడుగా వచ్చిన ఇండియన్ యూనియన్ సైన్యాలు గ్రామాలపై బడి దొరికిన కమ్యూనిస్టులను దొరికినట్లు కాల్చి చంపాయి. తెలంగాణా నుంచి ఈ జిల్లాకు వచ్చి అజ్ఞాతవాసంలో వుంటున్న కమ్యూనిస్టు నాయకులకు ఆశ్రయం ఇస్తున్నారన్న కారణంతోనూ... తెలంగాణా ఉద్యమ ప్రభావంతో అందరూ కమ్యూనిస్టులైపోతున్నారన్న భయంతోనూ.. పోలీసులు కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు నాయకులుగా ఎదిగిన అనేకమందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే 1949 జులై 14న 200 మంది మల్బారు గ్రామ మునసబు సహకారంతో స్పెషల్ పోలీసులు తుపాకులతో యలమర్రులో ప్రవేశించారు. స్త్రీ, పురుష వయో భేదం లేకుండా అందరూ గ్రామ హైస్కూలు ఆవరణలోకి చేరుకోవాలని క్షణాలమీద హుకుం వెళ్లింది. మేకలనూ, గొర్రెలను పొలాలకు తోలుకుపోతున్న వాళ్లనూ, కిరాణా సరుకులు కొనుగోలు చేయడానికి గుడివాడ బయలుదేరిన చిన్న వ్యాపారులనూ, గ్రామం వెలుపలకు ఎవరొస్తే వారినల్లా తుపాకీ మడమలతో పొడిచి మరీ ఊళ్లోకి పరుగెత్తించారు. నాలుగు వందల మంది జనం వరకూ ఆ స్కూలు ఆవరణలో పోగుపడ్డారు. 200 మంది పోలీసులు తుపాకులను పడవేసి చింత బరికెలు పుచ్చుకున్నారు. ఏ వైపుకీ పారిపోవడానికి వీల్లేకుండా పోగుబడిన జనం చుట్టూ వలయాకారంగా నిల్చున్న పోలీసులు. వలయం లోపలున్న జనంపై చింత బరికెలతో బాదారు. పురుషులను వరుసగా నిలబెట్టి ఒక్కొక్కరివీ బట్టలు బలవంతంగా ఊడపీకారు. దానికి అభ్యంతరం తెలిపిన ఒక్కో గ్రామస్తుడినీ చింత బరికెలతో ఒళ్లంతా హూనం చేశారు. మహిళల ముందే తమను దిగంబరులను చేయడాన్ని భరించలేక... చేతులతో మొహం కప్పుకొని ఏడ్చినా వారి రోదన అరణ్యరోదనే అయ్యింది. అలా దిగంబరులందరినీ హైస్కూలు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకు చేర్చారు. గాంధీ విగ్రహం ముందు వారిని సాంష్టాంగ (ప్రణమిల్లచేసి) పడవేసి మరోసారి చింత బరికెలతో కొట్టారు. 'కాంగ్రెస్‌కి-జై' అనడానికి నిరాకరించిన వృద్ధ వ్యవసాయ కార్మిక నాయకుడు దావీదును చావ మోదారు. ఆయన తాను స్పృహ కోల్పోయేవరకూ 'కమ్యూనిస్టు పార్టీకి - జై' అని నినదిస్తూనే వున్నాడు. లెక్కలేనన్ని లాఠీ దెబ్బలు కొట్టి ఆయనను పడగొట్టారు. ఆ తర్వాత స్త్రీలను మరలా చింతబరికెలతో కొట్టి ఇళ్లకు పంపించారు. 1949 జులై 16వ తేదీన యలమర్రుకు కొద్ది మైళ్లదూరంలోని పెద్ద గ్రామమైన కాటూరుపై మల్బారు పోలీసులు దాడి చేశారు. 200 మంది పురుషులనూ వివస్త్రులను చేశారు. వారందరినీ అలాగే దిశమొలలతో గ్రామంలో ఊరేగించి, గ్రామం మలుపువద్దగల గాంధీజీ విగ్రహం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. అలా చేయనిరాకరించినవారిని చింతబరికెలతో బాదారు. అప్పటికే 65 ఏళ్ల వయస్సున్న వెలగా లక్ష్మయ్య తాను బట్టలూడదీసేదిలేదనీ, కాల్చి చంపుకోండనడంతో.. పోలీసులు లక్ష్మయ్యను ఏమీ చేయలేకపోయారు. ఆ విధంగా అజ్ఞాతవాసంలోని కమ్యూనిస్టు పార్టీ నేతలకు ఆశ్రయమిచ్చి, ఆదరిస్తున్నారన్న కోపంతోనే యలపర్రు, కాటూరు గ్రామాలపై ఘోర అకృత్యాలకు పాల్పడ్డారు. పోలీసులు ఎన్ని కిరాతకాలకు పాల్పడినా ఆ గ్రామస్తులను ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నుంచి వేరు చేయలేకపోయారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-మోపిదేవి: పచ్చని పల్లెల్లో సేంద్రీయ వ్యవసాయం సాగుకు రైతులు సన్నద్ధం కావాలని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మోపిదేవి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బుధవారం సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. రసాయానాల వాడకం తగ్గించాలని కాషాయాలను, సేంద్రీయ ఎరువులను వాడాలని, కాలుష్యం తగ్గించి భూమిని సంరక్షించాలని రైతులకు తెలిపారు. బొడుగుంట నుంచి మోపిదేవి వరకు సాగిన ర్యాలీలో ప్రాథమిక పాఠశాల రావివారిపాలెం విద్యార్థులు పాల్గొన్నారు.

13న రైతుల సమస్యలపై చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-గన్నవరం: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 13న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి రైతులు తరలిరావాలని గన్నవరం జడ్పీటీసీ ఎలిజబెత్ రాణి కోరారు. బుధవారం వైసిపి కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. వైసిపి హయాంలో రూ.13,500 రైతుభరోసా ఇస్తే, దానిని అన్నదాత సుఖీభవ పేరుతో 20 వేలు ఇస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రైతుకు వైసిపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంపీటీసీ తిరివిది రవి, సురెడ్డి మనిమ్మ, ఉయ్యూరు పద్మ, అన్నవరపు జయ లక్ష్మి, కె రజిని, మేరిమ్మా ఎన్ నాగమ్మ, కె నాగమణి బేగం, కె బాబు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (17) సుస్థిర లక్ష్యాలపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రెండో రోజు మండల పరిధి గ్రామాల సర్పంచ్లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అధికారులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ డీవో జీవస్వి శేషగిరిరావు ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళలు పిల్లలు శ్రేయస్సు కోసం లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కలిగి ఉండాలని, పురుషులతో సమానంగా మహిళలను చూడాలని, బాల్య వివాహాలు సాంఘిక దురాచారం మరియు నేరమని, బాలికలకు విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా అవతరించడానికి అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. గ్రామాల్లో పేదరికాన్ని నిర్మూ లించడం ఆకలి భాదలను నివారించి ఆహారభద్రత కల్పించి పోషకత్వాన్ని మెరుగు పర్చడం శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణా లు జరగాలని సీహెచ్సీ డాక్టర్ పి.మురళీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నామ్మని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం అమరేశ్వరరావు, ఈఓపీఆర్టీ ఎవస్ఆర్ కోటేశ్వరరావు, బాపట్ల ఈటీసీ సెంటర్ ప్రతినిధి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చైతన్యంతోనే స్వచ్ఛత సాధ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి: చైతన్యవంతులైన ప్రజలతోనే స్వచ్ఛ భారత్ సాధ్యమని స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ అన్నారు. బుధవారం స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం చల్లపల్లి బైపాస్ రోడ్డులో నిర్వహించారు. అంతర్గత రహదారులలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించారు. గ్రామస్థులు తమ వీధులను సుందరంగా పరిశుభ్రతగా ఉంచుకునే ప్రయత్నం చేసి తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ టీ.పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పైడిపాముల రాజేంద్ర, డీఆర్ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధనకు బాటలు వేస్తోందని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. బుధవారం చల్లపల్లిలో పల్లె పండుగ కార్యక్రమం పురస్కరించుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ భూమిపూజ చేశారు. రూ.5.60 లక్షలతో సాయి నగరులో ఒక సీసీ రోడ్డు, రూ.4.20 లక్షలతో గంగులవారిపాలెంలో ఒక సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, వార్డు సభ్యురాలు మధుర మీనాక్షి, జనసేన పట్టణ అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పీ.ఎన్.వీ వంశీకృష్ణ పాల్గొన్నారు.

అదనపు భారాలు... రైతులకు కష్టాలు

ఎకరాకు రూ.6 నుంచి 7 వేల వరకు పెరిగిన వరి కోత ధర

ప్రజాశక్తి-గన్నవరం: అడుగడుగునా అన్నదాతలను కష్టాలు వెంటాడుతున్నాయి. సమస్య తీరిందని ఊరట పొందే లోపే మరో సమస్య రైతులను చుట్టుముడుతోంది. వరుసగా వచ్చి పడుతున్న కష్టాలతో రైతులు కుదేలవుతున్నారు. పంట చేతికి అందే తరుణంలోనూ అదనపు భారం పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులపై వరి కోతల భారాలు పడటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో 54,977 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. ప్రధానం గాం ఎంటీయూ, బీపీటీ, ఇతర సాధారణ రకాలను రైతులు సాగు చేశారు. గడిచిన 20 రోజులుగా నియోజకవర్గం వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయా మండలాల్లో కోత కోసిన ధాన్యం 27 వేల టన్నులకు పైగా ధాన్యాన్ని మిల్లులకు తరలించినట్లు అధికారులు చెబుతున్నారు.

వెంటాడుతున్న సమస్యలు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులను సమస్యలు వెంటాడుతున్నాయి. సాగు ఆరంభం నుంచి అగచాట్లు ఎదుర్కొన్నారు. సెప్టెంబర్లో కురిసిన భారీ వర్షాలు, భారీ వరదల కారణంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సాగులో ఉన్న సుమారు 8,500 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని దిగమింగి సాగులో నిమగ్నమైన రైతులకు ప్రస్తుతం పంట చేతికి వచ్చింది. మొన్న ఫెంగల్ తుపాను ప్రభావం తో కురిసిన మోస్తరు వర్షం, వీచిన చల్లని గాలులకు చాలా గ్రామాల్లో ధాన్యం మిల్లులకు తరలించటం సమస్యగా మారింది. ఆర్థికంగానూ నష్టపోయారు.

కోత ఖర్చులు భారం

రవి, సావరగూడెం రైతు

నేను వ్యవసాయం చేస్తున్నా. 6 ఎకరాలకు 2 ఎకరాల ధాన్యం మిల్లులకు వెళ్లింది. ఇంకా 4 ఎకరాల్లో కోత కోయాలి. పొలాలు గాలులకు నేలవాలుతున్నాయి. కోతకు రూ.7 వేల వరకూ అయ్యే అవకాశం ఉంది. ధాన్యం కూడా 5 బస్తాలకు పైగా వథా పోయే పరిస్థితి. పంట చేతికి వచ్చే తరుణంలో పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.

నేలవాలిన వరి 'భారం'

ఇవి చాలదన్నట్లు కోతకు వచ్చిన వరి చేలు నేలవాలాయి. గంటకు రూ.3200 చొప్పున ఎకరం వరి పంట మిషనుతో కోయిస్తున్నారు. అయితే పంట చేలు నేలవాలటంతో కోత యంత్రాల యజ మానులు కోత రేటును కూడా డిమాండ్ను బట్టి పెంచేస్తున్నారు. బిల్లు మగతా కింద గంటకు రూ.3500 చొప్పున ఒప్పందం చేసుకుని కోత కోస్తు న్నారు. పంట నేలవాలటంతో ఎకరం కోతకు గంటన్నర నుంచి రెండు గంటలకు పైగా సమయం పడుతుంది. దీంతో కోత ఖర్చు సుమారు రూ.7 వేలు చేరుతోంది. మరో వైపు కోతలు ముమ్మరం కావటంతో యంత్రాలు కూడా లభ్యత లేకపోవటం తో రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. పంట నేలవా లితే ఎకరాకు 5 నుంచి 7 బస్తాల వరకూ ధాన్యం వథాగా పోయే అవకాశం ఉందని అన్నదాతలు చెబుతున్నారు. కోత ఖర్చులకు తోడు, ధాన్యం వథా అదనపు నష్టాన్ని మిగుల్చుతుందని వాపోతు న్నారు. చేతికి వచ్చిన పంటను దక్కించుకుని మిల్లులకు తరలించే పనుల్లో రైతులు నిమగ్నమవుతున్నారు.


చెత్త తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల ప్రణీత కాలనీలో పారిశుధ్య పనులు ముమ్మరంగా ప్రారంభ మయ్యాయి. కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డు కిరువైపులా ఉన్న చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలు, కంప చెట్లను పొక్లెయిన్ సాయంతో తొలగించారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీ పనులు సైతం ప్రారంభించారు. పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వరదబోయిన బ్రహ్మం పారిశుధ్య పనులు దగ్గరుండి చేయిస్తున్నారు. మండల పరిధిలోని గొట్టుముక్కల ధనలక్ష్మి కాలనీలో పారిశుధ్య పనులు ప్రారంభించారు. గ్రామంలో శానిటేషన్, పారిశుధ్యం మెరుగుపరచడంపై సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.వనిత పర్యవేక్షణలో జెసిబి సహాయంతో, పారిశుధ్య కార్మికులతో రహదారులకిరువైపులా కాల్వలు పూడిక తీయించారు. మురుగునీరు ప్రవహించడానికి వీలుగా కాల్వలు శుభ్రం చేయించారు. రోడ్డు పక్కన ఉన్న పశువుల వ్యర్థాలను, పిచ్చి మొక్కలను ట్రాక్టర్ సహాయంతో తరలించారు. గ్రామంలో సిమెంటు రోడ్ల పనులు ముమ్మురంగా జరుగుతున్నాయి.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వేదాద్రిలోని యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీని బుధవారం లెక్కించారు. దేవదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్.ఇందిరా దత్తు ప్రతినిధి కె.సి.పి. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి. రామ్ ప్రసాద్ సమక్షంలో 10 హుండీలు లెక్కించారు. 4 నెలల 11 రోజులకు గానూ మొత్తం రూ.23,92,922లు వచ్చినట్లు తెలిపారు. ఫారెన్ కరెన్సీ ద్వారా యు.యస్.ఏ- 1 డాలర్ - 2 నోట్స్, యు.యస్.ఏ- 20 డాలర్ - 1 నోట్‌లు వచ్చాయి. ఈ హుండీల లెక్కింపులో శ్రీ దుర్గా శివ సాయి సేవ సంఘం-పరిటాల, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

పంటల బీమా నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం, విస్సన్నపేట : రెడ్డిగూడెం మండలం మామిడి సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా వాతావరణం అధారిత మామిడి పంట బీమా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్ తెలిపారు. గార్డెన్లకు బీమా కట్టుకోవటానికి కామన్ సర్వీస్ సెంటర్ సిఎస్‌సిలో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ అయిందని రైతు సోదరులందరూ తమ తోటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. రబీలో మొక్కజొన్న, వరి సాగు చేసే రైతులు కూడా పంటల బీమా చేసుకోవాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్‌కు కావలసిన ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, రైతు సేవ కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, రైతు ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. పత్రాలతో దగ్గరలోని మీ సేవా కేంద్రాల్లో గానీ సి ఎస్‌ఎంసి సెంటర్లో గానీ బీమా చేయించుకోవాలని తెలిపారు. మామిడి పంటకు ప్రీమియం చేస్తారని చెప్పారు. రైతు కట్టవలసిన ప్రీమియం యూనిట్ రూ.2050లు ఎకరానికి, మొక్క జొన్న వరి పంటకు రూ.126లు ఎకరానికి, మామిడి, మొక్క జొన్న బీమాకు చివరి తేదీ ఈనెల 15వ తేదీ అని తెలిపారు. వరి బీమా చేసేందుకు చివరి తేది ఈనెల 31 అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మామిడి సాగు చేసే రైతులు అందరూ తప్పనిసరిగా వాతావరణం అధారిత మామిడి పంట భీమా తప్పనిసరిగా నమోదు చేయించు కోవాలని విస్సన్నపేట ఉద్యాన వన అధికారి నరేంద్ర కుమార్ కోరారు.

138 పత్తి బోరాలు కొనుగోలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మార్కెట్ యార్డులో బుధవారం సిసిఐ కేంద్రానికి రైతులు 138 పత్తి బోరాలు తీసుకురాగా బయ్యర్ సంపత్ అన్ని బోరాలు పాసింగ్ నిర్వహించి కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. క్వింటాలుకు రూ.7420లు చొప్పున కొనుగోలు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోండి

రెవెన్యూ సదస్సుల్లో అధికారులు

గంపలగూడెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - గంపలగూడెం: ప్రభుత్వం రెవెన్యూ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఆర్‌డిఒ మాధురి కోరారు. బుధవారం గోసవీడులో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో, 8 ఆర్ఒఆర్ కింద అర్జీలు రాగా, వీటిపై రైతులకు వివరణ ఇచ్చారు. ఆన్లైన్ సేవలను ఉచితంగా అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కందిమల్ల ప్రశాంత్ కుమార్, తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, మండల రెవెన్యూ ఆఫీసర్ వీరభద్రరావు, వీఆర్వో మదార్ సాహెబ్, పంచాయతీ కార్యదర్శి ఎ.కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు. **వీరులపాడు :** భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలని మండల తహశీల్దార్ షేక్ హుస్సేన్ కోరారు. జుజ్జూరు మండల కేంద్రంలో గ్రామ రెవెన్యూ సదస్సు తహశీల్దార్ షేక్ హుస్సేన్ అధ్యక్షతన బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కారమయ్యేవి ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. స్థానికంగా పరిష్కారం కానివి ఉంటే జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. దీనికి అధ్యక్ష వహించిన తహశీల్దార్ షేక్ హుస్సేన్ ఆర్ఐ సంధ్య విఆర్ఒ వెంకటేశ్వరరావు, పంచాయతీ సర్పంచ్ రామావత్ కోటి మాజీ సొసైటీ అధ్యక్షులు కాపా రాంబాబు పాల్గొన్నారు.

సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం వినతి

వేముకుంట బంజర భూమిని 600 ఎకరాలు ఆక్రమణదారులను తొలగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని అల్లూరు, జుజ్జూరు, రంగాపురం, తిమ్మాపురం గ్రామాల మధ్యలో ఉన్న వందలాది ఎకరాల వేముకుంట బంజర భూమి సర్వే చేయాలని కోరారు. భూమి ఆక్రమించిన వారిని తొలగించి, సాగు చేస్తున్న పేదలకు పట్టాలివ్వాలని కోరారు. రంగాపురం వన సంరక్షణ 2017 సంవత్సరం రంగాపురం వన సంరక్షణ సమితి బకాయిలను రూ.8 లక్షలు తక్షణమే విడుదల చేయాలన్నారు. విఎస్ఎస్‌ను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, మంగళపూడి సుందర్రావు, శివ లాల్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు. **కంచికచర్ల :** రైతుల భూముల సమస్యలు పరిష్కారానికే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని స్థానిక తహశీల్దార్ పి.జాహ్నవి అన్నారు. బుధవారం గండేపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూములకు సంబంధించిన సమస్యలపై 10 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. అర్జీలు పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యకారమంలో సొసైటి మాజీ అధ్యక్షుడు మందడపు రామకృష్ణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **మైలవరం :** పేద దళితుల భూములపై పెద్దల కన్ను పడిందని ఆ దళితుల భూములకు రక్షణ కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక చిన్న హరిజనవాడ దళితులకు చెందిన భూ సమస్యపై బుధవారం మైలవరంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 321లో 29 ఎకరాలు మైలవరానికి చెందిన 11 కుటుంబాలకు 1974లో అప్పటి ప్రధాని చేతుల మీదుగా పట్టాలిచ్చారని ఆ భూములు అప్పట్నుంచి వారి సాగులోనే ఉన్నాయని కొంతమంది పెత్తందారులు, భూస్వాములు సాగు చేస్తున్న దళితుల భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి పేదల భూములు అన్యాక్రాంతం కాకుండా వారి భూములు వారికే దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ తొమ్మండ్రు అబ్రహం, సందిపాము రమేష్, కోట సురేంద్ర పాల్గొన్నారు.

వీరులపాడులో వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

కంచికచర్ల సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్

మధ్యాహ్న భోజన కార్మికురాలికి సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికురాలు ఆదూరి సుశీలను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి సత్కరించింది. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయలక్ష్మి, సుశీలను దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కార్మికురాలు సుశీల రెండు దశాబ్దాలుగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికరాలిగా విద్యార్థులకు రుచికరమైన భోజనం వండి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సత్యవతి, శ్రీధర్ పలువురు ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సుశీలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేటలో శ్రీ శ్రీ టెక్నో స్కూల్ విద్యార్థులకు స్థానిక మండల ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులతో అవగాహన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ముందుగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణితో విద్యార్థులు సంభాషించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ చిన్న రాట్నాలు మాట్లాడారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారిగా తన విధులను విద్యార్థులకు వివరించారు. తదుపరి మండల విద్యాశాఖ కార్యాలయం, మండల వెలుగు కార్యాలయం, పోలీస్ స్టేషన్లో అవగాహనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ విధులు, ఇతర సిబ్బంది విధులు ముఖ్యంగా శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసుల పాత్ర వివరించారు. చివరిగా సంఘసంస్కర్తలు అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గది బోధనే కాకుండా విద్యార్థులకు సృజనాత్మకత, ఆలోచనను పెంపొందించేలా ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారుల విధులు, ప్రజలకు వారు చేసే సేవలు వివరాలు కూడా వివరింపజేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శ్రీ శ్రీ యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శివ సత్యనారాయణ, ఉపాధ్యాయినీలు సులోచన, మాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు

వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వేపల వాగు బ్రిడ్జి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ మున్సిపల్ లేఔట్ స్థలంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఐదో వార్డు కౌన్సిలర్, పట్టణ వైసిపి అధ్యక్షులు వట్టెం మనోహర్‌కి తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో వీధిలైట్లు గత కొద్ది నెలలుగా పనిచేయకపోవడంతో ఇలాంటివి జరుగుతున్నాయని ఆయన దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. దీంతో మనోహర్ పురపాలక శాఖ మున్సిపల్ ఎఇతో మాట్లాడి 6 వీధిలైట్లు 30 వాట్స్ ఎల్ఇడిలు దగ్గరుండి ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో రెండో సచివాలయం ఇమ్యూనిటీ సెక్రటరీ బాలాజీ, ఒకటో సచివాలయం ఎమినిటీ సెక్రటరీ నరేష్, మున్సిపల్ ఉద్యోగి వెంకటేశ్వరావు, మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నీటి వినియోగదారుల సంఘాలకు ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తహశీల్దారు జె.సుశీలదేవి తెలిపారు. రెడ్డిగూడెం మండలంలో 3ఎ (ఎలక్షన్ నోటిఫికేషన్) 13ఎ (ఎలక్షన్ జరుగు పోలింగ్ స్టేషన్ల లిస్ట్) మేజర్ 12 టెరిటోరియల్ కాన్స్టిన్సీలు, మైనర్ 132 టెరిటోరియల్ కాన్స్టిన్సీ మొత్తం 180 టెరిటోరియల్ కాన్స్టిన్సీలకు సంబంధిత ఎన్నికలు జరుగుతాయన్నారు. సంబంధిత స్కూల్‌లో సంబంధిత గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ కార్యాలయంలో, తహశీల్దారు కార్యాలయంలో ఎలక్షన్ ఆఫీసర్స్‌తో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో జరగబోవు నీటి సంఘాల ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసే ఎన్నికల కేంద్రాలను బుధవారం తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వే డిప్యూటీ తహశీల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఈ నెల 14న జరిగే నీటి సంఘాల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాసిల్దార్ లోకరాజు బుధవారం తెలిపారు. మండలంలో మొత్తం 8 నీటి సంఘాలకు, టెరిటోరియల్ కన్సెన్ సీస్ 98, డిస్ట్రిబ్యూటరీ కమిటీ లు 2 ఎన్నికలు జరుగుతాయని, 17వ తేదీ డిసీ లను ఎన్నుకుంటారని తెలిపారు. 14వ తేదీ 8 గంటల నుండి 9 గంటల లోపు రైతులు ఓటు హక్కు వినియోగించుకొనుటకు రావాలని తదుపరి లోపలకు అనుమతి ఉండదని తెలిపారు. ఓటు హక్కు వినియోగించు కొను రైతులు పట్టాదారు పాసుపుస్తకం, రెవిన్యూ అధికారి జారీచేసిన ఏదైనా గుర్తింపు పత్రము, ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగించు కొనుటకు సంబంధించిన టి సి వాటర్ లిస్ట్ నందు పేరు ఉండి ఉండవలెనని తెలిపారు. ఎన్నికల నందు పోటీ చేసే అభ్యర్థి నీటి తీరువా శిస్తు పూర్తిగా చెల్లించిన వారు మాత్రమే పోటీకి అర్హులని తెలిపారు.

గుడ్లవల్లేరులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న తహశీల్దార్

చల్లపల్లి: ఈ నెల 14న జరిగే నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలలో ఉదయం 9 గంటల వరకే ఓటుకు అర్హత వున్న రైతులను పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతిస్తారని చల్లపల్లి తహశీల్దార్ డి.వనజాక్షి తెలిపారు. 192 లక్ష్మీపురం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు లక్ష్మీపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల నందు, 194 మంగళాపురం నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలుమంగళాపురం హైస్కూల్ నందు, 191 వక్కలగడ్డ నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు వక్కలగడ్డ హైస్కూల్ నందు జరుగుతాయని ఆమె వివరించారు. 14వ తేదీ ఉదయం 8 గంటలకల్లా ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్దకు రావాలని ఆమె సూచించారు. 9 గంటల వరకే అనుమతిస్తామని ఆమె వివరించారు. 9 గంటలు దాటితే ఓటర్ను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని ఆమె పేర్కొంటూ ఓటు హక్కు ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, లేదా గ్రామ రెవెన్యూ అధికారి జారీ చేసిన ఏదైనా గుర్తింపు పత్రం లతోపాటు ఆధార్ కార్డు గాని, పాన్ కార్డు గాని, డ్రైవింగ్ లైసెన్స్ గాని తప్పనిసరిగా తీసుకురావాలని ఆమె తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు సంబంధిత టిసి ఓటర్ జాబితాలో పేరు నమోదయి ఉండాలని ఆమె వివరించారు.

ఎఐ ద్వారా ఫార్మసీ రంగంలో విస్తృత పరిశోధన

ప్రజాశక్తి - ఎఎన్‌యు: కృత్రిమ మేధతో ఆధునిక పరిశోధన రంగం వేగవంతం కావాలని మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లోని మంగళయాటన్ విసి ఆచార్య ఆర్ఎస్ సాంబశివరావు ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్ అనే అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్య వక్తగా ఆచార్య సాంబశివరావు మాట్లాడారు. జన్యు క్రమ లోపాల వల్ల కలిగే రుగ్మతలను ఆధునిక పద్ధతుల ద్వారా చికిత్స చేయవచ్చునని పేర్కొన్నారు. అందుకు ఫార్మాకో జెనోమిక్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. తద్వారా ఔషధాల దుష్ప్రభావాలను తగ్గించి సమర్ధవంతమైన చికిత్సలు అందించవచ్చునని వివరించారు. బయో ఇన్ఫర్మేటిక్స్ ఫార్మకోజ నోమిక్స్ కలిసి వ్యక్తిగత వైద్యాన్ని ప్రోత్సహించ చేయుటకు కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఫార్మసిస్టులు ఔషధాల తయారీలో ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉంటున్నారని కొనియాడారు. తద్వారా భారత దేశ కీర్తి నలుదిశలా వ్యాప్తి చెందుతుందని ఆకాంక్షించారు. భారత ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఐ. బాలకృష్ణ మాట్లాడుతూ సాంకేతికత వల్ల కలుగుతున్న దుష్ప్రభావాలను, ప్రయోజనాలు వివరించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సమాజాభివృద్ధికి తోడ్పడే ఆవిష్కరణలు చేయవచ్చునని తెలి పారు. అందులో భాగంగా మైక్రో డ్రోన్, మస్కి టో షై యంత్రాలు మైక్రో చిప్ వంటి సాం నాలు శరీర రుగ్మతలను గుర్తించడంలో విని యోగిస్తామని పేర్కొన్నారు.

యువత విధులను గుర్తెరగాలి

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా పీడీ సువర్ణ

సువర్ణను సన్మానిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మహిళలు, యువతులు హక్కుల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు తాము పాటించాల్సిన విధులు గురించి కూడా తెలుసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సువర్ణ హితవు పలికారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో బుధవారం అంతర్గత ఫిర్యాదుల కమిటీ నిర్వహించిన సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లి తండ్రుల పెంపకం ను బట్టి పిల్లల ప్రవర్తన వుంటుందని వివరించారు. మనిషి తన సహజ సిద్ధమైన స్వభావాన్ని కోల్పోతుండడం వల్ల సమాజం లో విపరీత ధోరణులు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు మానసిక స్వాతంత్ర్యం పొందినప్పుడే నిజమైన స్వేచ్ఛ లభించినట్లౌతుందన్నారు. మన దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన వ్యక్తి ఇందిరా గాంధీ మహిళ అని గుర్తించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్లు వాడకం ఎక్కువ అవ్వడం వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ పక్కన పెడితే మన పరిధి తెలుస్తుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు, మార్పు ట్రస్ట్ డైరెక్టర్ సూయాజ్ రావూరి పోష్ చట్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులను ఘనంగా సత్కరించారు. మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్. ఎం శ్రావణి సభా పరిచయం చేయగా మహిళా సాధికారిత విభాగం సమన్వయకర్త డా. ఎల్ సుశీల వందన సమర్పణ చేశారు.

నేత్ర వైద్యులు భానుమూర్తికి సన్మానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహించిన దక్షిణ భారతదేశ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ నందు మచిలీపట్నం సర్వ జన ప్రభుత్వాసుపత్రి నేత్ర వైద్య నిపుణులు మరియు ఉప పర్యవేక్షణ అధికారి డాక్టర్. భానుమూర్తి చేసిన విశిష్ఠ సేవలకు కాకినాడ జిల్లా వినియోగదారుల జడ్జి రఘుపతి వసంత కుమార్, మరియు కాకినాడ టౌన్ డిఎస్పి విష్ణు రఘువీర్ లు భానుమూర్తి ని ఘనంగా సత్కరించారు. డా. భానుమూర్తి ఇలాగే తమ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని

ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ గోవాడ ప్రశాంతి మరియు అధ్యక్షులు దాసు మరియు ఇతర హ్యూమన్ రైట్ కాకినాడ సభ్యులు కొనియాడారు.

రైతాంగాన్ని ముంచిన ప్రభుత్వం : సింహాద్రి

పోస్టర్లను విడుదల చేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అధికారంలోకి రాకమందు తమ కూటమి రైతాంగ పక్షపాతం అని ఎన్నికల్లో ఊదరగొట్టి నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు గాలికి వదిలి వేయడంతో రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ సింహాద్రి రమేష్‌బాబు విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో రైతుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13వ తేదీన మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయానికి రైతులతో ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి ప్రకృతి విపత్తులు వచ్చిన ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు విషయంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసిందని ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించిందని పంట నష్టం పరిహారం అందించి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులతో సాయంత్రానికి ధాన్యం కొనుగోలు జరుగుతుందని హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు వేగవంతం జరగలేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా పనిచేయక కూటమి ప్రభుత్వం రైతులకు కష్టాలను మిగులుస్తోందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా అన్నదాతకు అండగా వైసిపి... దగా చేస్తున్న కూటమి సర్కారుపై నిరసనగలం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ గాజుల జయ గోపాల్, షేక్ నజీర్ బాషచ మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాల భాస్కరరావు, గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న కొల్లూరి వెంకటేశ్వరరావు

ప్రభుత్వాసుపత్రిపై దుష్ప్రచారం తగదు : కొల్లూరి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఐదేళ్లు అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదమని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, తుంగల వెంకటగిరి, బచ్చు కృష్ణకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ కాలంలో ఆసుపత్రిలో కనీసం కిటికీలు కూడా బాగు చేయించలేదన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ గెలిచిన రోజు నుంచి ఇప్పటివరకు పలుమార్లు ఆసుపత్రిని సందర్శించి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించి సౌకర్యాల కల్పనకు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేయవద్దని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు చక్కని ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. తమ పరిశీలనలో ఏనాడూ ఆహారం ఏర్పాట్లపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సురేంద్రనాథ్, సిబ్బంది పాల్గొన్నారు

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ-కోడూరు రహదారి నిర్మాణం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్అండ్‌బి ఈఈ ఎస్ లోకేశ్వరరావు, డిఈఈ ఎం రమేష్‌లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఆగిన కోడూరు అవనిగడ్డ రోడ్డు నిర్మాణం తిరిగి చేపట్టి వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం నుంచి బిల్లులు త్వరలో వస్తాయని ప్రజల అవసరం దృష్టిలో ఉంచుకొని ఆగిపోయిన ఈ రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు ఈఈ లోకేశ్వరరావు ఎమ్మెల్యేకు వివరించారు. గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు కింద నియోజకవర్గంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని బుద్ధ ప్రసాద్ సూచించారు. ఈ పనులు చేపట్టిన వారంతా చిన్న కాంట్రాక్టర్లని గత ప్రభుత్వం బకాయిలు రాకపోవడం కూటమి ప్రభుత్వం రాగానే విడుదల చేసిన రూ.వెయ్యి కోట్లు పెద్ద కాంట్రాక్టర్ల బకాయిలకు జమ అయినట్లు ఈఈ వివరించారు. నెలాఖరులోపు చిన్న కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వంలో పెండింగ్ పడిన బకాయిలు ప్రభుత్వం నుంచి విడుదల అయితే సంక్రాంతి లోపే పనులు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని లోకేశ్వరరావు వివరించారు.

రేషన్ డిపోలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు, పెనమలూరు మండలాల్లో ఖాళీగా ఉన్న రేషన్ డిపో ఏర్పాటుకు దరఖాస్తులు కోరుతున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ చదివి 18 నుండి 40 సంవత్సరాల్లోపు వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. వివరాలకు సచివాలయంలోగానీ, తహశీల్దార్ కార్యాలయంలోగానీ సంప్రదించాలని తెలిపారు. రాత పరీక్ష ఈ నెల 29న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

తవ్వేస్తున్నారు..!!

జి.కొండూరులో గ్రావెల్ తవ్వుతున్న ప్రాంతం

- జి.కొండూరు, రెడ్డిగూడెంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు
- గుట్టు చప్పుడు కాకుండా రాత్రిళ్లు తరలింపు
- ప్రమాదకరంగా క్వారీ గోతులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- జగ్గవరపుగుట్టపై మైనింగ్ మాఫియా కన్ను

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు గ్రామంలో అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా అక్రమార్కులు గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి కూడా గండి పడుతుంది. గత ఐదేళ్ల నుంచి ఇదే తంతు కొనసాగుతోందని సమాచారం. మండలంలో ఓ రాజకీయ నాయకుడు ఈ తవ్వకాల వెనుక ఉండి చక్రం తిప్పుతున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. గతంలో దిలీప్ బిల్డ్ కాన్ సంస్థ పలు రోడ్ల నిర్మాణానికి జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాంతం నుంచి గ్రావెల్, కంకర్ సరఫరా చేసింది. నిబంధనలకు విరుద్ధంగా అప్పట్లో సుమారు 100 అడుగుల లోతు రెండు ఎకరాల విస్తీర్ణంలో తవ్వకాలు సాగించారు. ఇప్పుడు ఈ క్వారీ గోతుల్లో గతంలో కురిసిన వర్షాలకు భారీగా నీరు చేరి ప్రమాద భరితంగా మారింది. చుట్టుపక్క గ్రామాల ప్రజలు పశువులు మేపడానికి వెళ్లేందుకు జంకుతున్నారు. గతంలో ఇదే ప్రదేశంలో జి.కొండూరు గ్రామానికి చెందిన ఓ యువకుడు కూడా ప్రమాదవశాత్తు క్వారీ గోతుల్లో పడి మృత్యువాత పడ్డారు. అనేక సందర్భాల్లో పశువులు కూడా మృత్యువాత పడ్డాయి. 100 అడుగుల గొయ్యి ఉన్న ఈ క్వారీ చుట్టుపక్కల ఉన్న అంచులు సైతం వదలకుండా గ్రావెల్ తవ్వేయడంతో మరింత ప్రమాద భరితంగా మారింది. అక్రమ మట్టిని రవాణా చేసేందుకు భారీ వాహనాలు వస్తుండటంతో చుట్టుపక్కన పంట పొలాలపై దుమ్ము, ధూళి చేరి నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ పంట పొలాల్లోకి వెళ్లేందుకు ప్రభుత్వాలు ఏర్పరిచిన రోడ్లో ఈ క్వారీ వాహనాలు భారీగా తిరగడంతో గోతులమయంగా మారాయి. గతంలో తమ మామిడి తోటల్లోకి వెళ్లేందుకు కారు కూడా నడిచేంత రోడ్డు ఉండేదని ఇప్పుడు భారీ వాహనాల దాటికి పూర్తిగా ధ్వంసం అయిందని రైతులు తెలిపారు. గతంలో క్వారీ తవ్వకాలు జరిగే సమయంలో చిన్నపాటి సత్తెమ్మ తల్లి గుడి ఉండేదని గుడి ముందు నుండే తవ్వకాలు సాగించి రోడ్డుకు ఆనుకుని ఉన్న లూజ్ గ్రావెల్ సైతం తోడేస్తున్నారని అన్నారు. 200 లాంటి భారీ పొక్లెయిన్‌ను వినియోగించి గ్రావెల్ తవ్వేస్తున్నారు. పగలు సమీపంలోని మామిడి తోటల్లో పొక్లెయిన్‌లు ఉంచి రాత్రి 11 గంటలు దాటిన తర్వాత గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఇంత తంతు జరుగుతున్న ఏ ఒక్క అధికారీ పర్యవేక్షణకు వచ్చిన దాఖలాలు లేవని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి ఈ ప్రదేశంలో అక్రమ తవ్వకాలు జరగకుండా స్థానిక అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.

రెడ్డిగూడెంలో రాత్రిపూట తవ్వుతున్న పొక్లెయిన్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం - రంగాపురం - కూనపరాజుపర్వ రెవెన్యూ పరిధిలో విస్తరించి ఉన్న జగ్గవరపుగుట్టపై మైనింగ్ మాఫియా కన్ను పడింది. గత కొంతకాలంగా ప్రతిరోజు అర్ధ రాత్రి దాటిన తర్వాత గ్రావెల్ అక్రమ తవ్వకాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ఈ గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ల శబ్దానికి స్థానికులు నిద్ర లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం తెల్లవారుజామున అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసుకున్న గ్రామస్తులు అడ్డుకుని రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఒక జెసిబిని, ఒక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కొన్ని ట్రాక్టర్లు తప్పించుకున్నాయి. గత ఇరవై రోజుల క్రితం రెడ్డిగూడెం ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసి రెడ్డిగూడెం మండలానికి వచ్చిన మైనింగ్ అధికారులు ఈ జగ్గవరపుగుట్ట వద్ద జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను పరిశీలించకుండానే వెళ్లిపోయారు. వారికి రెవెన్యూ శాఖ సిబ్బంది సహకారం లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి చెంది ఎలాంటి చర్యలు తీసుకోలేదని మైనింగ్ అధికారులు చెబుతున్నారు. **(ప్ర.వి)**

ఆకాశవాణిలో రఘునందన్ కవితలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ రచించిన కవితలు ఈ నెల 12న రాత్రి 8 గంటలకు ఆకాశవాణి విజయవాడ ఏ కేంద్రంలో ప్రసారం కానున్నాయి. ఈ మేరకు రఘునందన్ బుధవారం విలేకరులకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై రచించిన కవితలు నవంబర్ 21న విజయవాడ ఆకాశవాణి ఏ కేంద్రంలో రికార్డు చేసినట్లు వెల్లడించారు. గతంలో కూడా తాను రచించిన అనేక వందల కవితలు ఆకాశవాణిలో ప్రసారం అయినట్లు అయన చెప్పారు. ఈ సందర్భంగా పలువురు సాహిత్యాభిమానులు రఘునందన్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం పొన్నవరంలో గల ఏకత్వ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఐదో రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి బుధవారం తెలిపారు. ఈ పోటీలు అన్నమయ్య జిల్లాలో డిసెంబర్ 14, 15 తేదీల్లో అన్నమయ్య జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సూర్యవతి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువులతో పాటు ఆటపాటలకు కూడా ప్రాధాన్యతనిస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలను ఎన్నో చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్స్, డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కిలారు ధరణి అంకేం లిఖిత, కొండ్రు సన్నీ, నన్నపనేని సాయి కమల్, ఏడవ తరగతి విద్యార్థులు ఉప్పులూరి రామ్ తేజ్, శీలం నయన శ్రీ, షేక్ అయేషా, అంకేం పూజితను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి, పిఈటీ నాగమణి పాల్గొన్నారు.

ఉల్లాసంగా సాగుతున్న కృష్ణా తరంగ్

ప్రజాశక్తి - భవానీపురం : పాతబస్తీలోని కెబిఎన్ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ నిర్వహిస్తున్న కృష్ణ తరంగ్ కార్యక్రమం రెండో రోజు బుధవారం విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 కళాశాలల నుంచి సుమారు 580 మంది విద్యార్థులు వివిధ విభాగాల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ పాటవాలు చాటుకున్నారు. రెండో రోజు బుధవారం ఎలక్యూషన్, గ్రూప్ సాంగ్, రంగోలి, డిబేట్, స్పాట్ పెయింటింగ్ వంటి పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. 12వ తేదీ గురువారంతో కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ సందర్భంగా విజేతలను ప్రకటించి వారికి బహుమతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమాలను ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, డాక్టర్ కప్పగంతు రామకృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

వివిధ వేషధారణల్లో అలరిస్తూ గేయాలు ఆలపిస్తున్న విద్యార్థులు

నగరంలో మ్యాట్రెసెస్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సెంచరీ మ్యాట్రెస్సెస్, స్లీప్ స్పెషలిస్ట్ 35 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉన్న వారసత్వ వైభవంతో విజయవాడలోని గవర్నర్‌పేట వద్ద ఎల్లూరు రోడ్డులోని చల్లపల్లి బంగ్లాకు సమీపంలో నూతన షోరూమ్‌ను సెంచరీ మ్యాట్రెసెస్‌ల డైరెక్టర్ ఉత్తమ్ జిలాని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంచరీ మ్యాట్రెసెస్ స్లీప్ స్పెషలిస్ట్ స్టోర్ కస్టమర్లకు విభిన్న రకాల పరుపులను అన్వేషించడానికి, పరీక్షించడానికి, స్లీప్ టెక్నాలజీలో సరికొత్త అనుభూతిని పొందేందుకు వ్యక్తిగత సహాయాన్ని పొందేందుకు ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. స్టోర్ స్పెషల్ లాంచ్ ఆఫర్లో భాగంగా అన్ని పరుపులపై 15 శాతం తగ్గింపు, రూ.15వేల వరకు విలువైన ఉచిత బహుమతులను అందిస్తోందన్నారు. ఆరోగ్యమంతమైన జీవనానికి ముఖ్యంగా నిద్ర అవసరమన్నారు. ఔత్సాహికులు అనువైన సౌకర్యాలను కోరుకునే వారి కోసం ఒక ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌గా రూపొందించ బడిందన్నారు. నాణ్యత, వినూత్న ఆవిష్కరణ, అసమానమైన సౌకర్యాల పట్ల తమ అచంచలమైన నిబద్ధత తమ బ్రాండ్‌కు మూలస్తంభంగా ఉందన్నారు.. ఈ స్టోర్ ప్రారంభంతో, తమ ప్రియతమ కస్టమర్ల జీవితాలను ఉన్నతీకరించే లక్ష్యంతో తాము లీనమయ్యే ప్రయాణాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కొత్త స్థలం మ్యాట్రస్ షాపింగ్ అనుభవాన్ని ఆకర్షిస్తుందని తెలిపారు. సాంకేతికత, నిపుణుల మార్గదర్శకత్వం విలక్షణమైన కలయికను అందజేస్తుందని తెలిపారు. వినియోగదారులకు వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పరిపూర్ణమైన పరుపును కనుగొనడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హోసన్నా మినిస్ట్రీస్ పిఎస్ రమేష్‌తో, పవన్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి బి.చంద్రశేఖర్ రావు తదితరులు ప్రారంభించారు.

15న భారతీయం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సైన్స్ (బయాలజీ) ఉపాధ్యాయిని, యుటిఎఫ్ జిల్లా సభ్యురాలు ఈడే వెంకట భరత కుమారి రచించిన 'భారతీయం' సరళ పద్యాల శత పుస్త కావిష్కరణ కార్యక్రమం ఈ నెల15న స్థానిక సత్య బి.ఇడి కళాశాలలో సాయంత్రం 3.30 గంటలకు జరగనుంది. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పుస్తకావిష్కరణ చేయనున్నట్లు పుస్తక రచయిత భరతకుమారి తెలిపారు లక్ష్మణరావుతో పాటు విశిష్ట అతిథిగా ప్రసిద్ధ విపుల, చతుర పత్రికల పూర్వ సంపాదకులు కంతేటి చంద్ర ప్రతాప్ హాజరవుతారని తెలిపారు. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక, సిఐటియు, ఐద్వా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగే పుస్త కావిష్కరణ సభ విజయవంతం చేయాలని భరతకుమారి కోరారు.

శామ్‌సంగ్ ఎస్24 విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24లను విడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఆర్.రాజేష్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. లైవ్ ట్రాన్స్‌లేట్, ఇంటర్‌ప్రెటర్, నోట్ అసిస్ట్, గూగుల్ సెర్చ్ చేయడానికి సర్కిల్‌తో సహా కస్టమర్లు ఇష్టపడే అన్ని ఎఐ ఫీచర్లతో గెలాక్సీ ప్యాక్ చేయబడిందని తెలిపారు. కార్పొరేట్, సంస్థాగత కస్టమర్‌లు శామ్‌సంగ్ కార్పొరేట్ ప్లస్ పోర్టల్ నుండి, శామ్‌సంగ్ డాట్ కాంలో ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్ ఎస్24, ఎస్24 అల్ట్రా, కఠినమైన గెలాక్సీ ఎక్స్ కవర్7 స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయవచ్చన్నారు. అన్ని ఎలక్ట్రానిక్ షోరూంలలో లభ్యమవుతాయని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.